క్లుప్తంగా

అనుమతి లేని ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలి



నిజామాబాద్‌నాగారం: జిల్లాలో అనుమతి లేని ప్రైవేట్ ఆస్పత్రులు, స్కానింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సీఐటీయూ నాయకులు డీఎంహెచ్‌వో రాజశ్రీకి గురువారం వినతిపత్రం అందజేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ ఆస్పత్రులు, స్కానింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోకుంటే పోరాటాలు చేస్తామని అన్నారు. వినతిపత్రం అందించిన వారిలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్, ఈవీఎల్ నారాయణ, కటారి రాములు, కృష్ణ, రఫీ, కిషన్ తదితరులు ఉన్నారు.

డీఈవోను కలిసిన ట్రస్మా నాయకులు



నిజామాబాద్‌అర్బన్: జిల్లా కేంద్రంలోని డీఈవో కార్యాలయంలో డీఈవో అశోక్‌ను ట్రస్మా నాయకులు గురువారం మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ట్రస్మా ప్రతినిధులు జయసింహాగౌడ్, శ్రీనివాస్, నర్సింగ్‌రావు తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సుభాష్‌నగర్: నగరంలోని వినాయక్‌నగర్ సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం 9 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏడీఈ చంద్రశేఖర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చెట్ల కొమ్మలు తొలగింపు కారణంగా వినాయక్‌నగర్, 60 ఫీట్స్‌రోడ్, నందన్‌రెడ్డి కాలనీ, శ్రీనగర్ కాలనీ, కోటగల్లి, గాయత్రినగర్, పద్మానగర్, మదీనా మసీద్, ఫులాంగ్, సూర్యనగర్, ఆకుల పాపయ్య కాలనీ, గోసంగి కాలనీ, శ్రీచంద్ర అపార్ట్‌మెంట్, బజాజ్ ఎలక్ట్రానిక్స్, మేయర్ రోడ్, పలు ప్రాంతాల్లో అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు విషయాన్ని గ్రహించి సహకరించాలని కోరారు.

విద్య, వైద్య సంస్థల దోపిడీని అరికట్టాలి

నిజామాబాద్ సిటీ: ప్రైవేట్ పాఠశాలలు, కార్పొరేట్ విద్యాసంస్థలు, ఆస్పత్రుల దోపిడీని అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేకమైనచర్యలు తీసుకోవాలని బీఎల్‌పీ అధ్యక్షుడు వెంకట్ గురువారం డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రభుత్వం విద్య, వైద్యాన్ని సామాన్యులకు అందుబాటులోకి తేవాలన్నారు. దోపిడీకి వ్యతిరేకంగా బీఎల్‌పీ చేపట్టే ఆందోళన కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

నగరంలో పన్ను వసూళ్లు



నిజామాబాద్ సిటీ: మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అధికారులు పన్ను వసూళ్లు వేగవంతం చేశారు. గురువారం జిల్లాకేంద్రంలోని పలు షాపింగ్‌మాల్స్,వస్త్ర దుకాణాల్లో పన్ను వసూళ్లు చేపట్టారు. దుకాణ సముదాయాల కొలతలు పరిశీలించారు. డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ రాజేంద్రకుమార్‌తోపాటు రెవెన్యూ ఆఫీసర్ నజీర్,బిల్ కలెక్టర్లు,సిబ్బంది ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాల తనిఖీ



సిరికొండ: మండలంలోని మైలారంలో ప్రభుత్వ పాఠశాలను తహసీల్దార్ రవీందర్ రావు గురువారం తనిఖీ చేశారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి వినియోగిస్తున్న సరుకులను తనిఖీ చేశారు. నాణ్యమైన సరుకులను వాడాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజనం, పాఠశాల రికార్డులను పరిశీలించారు. వంటశాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



జక్రాన్‌పల్లి: మండలంలోని అర్గుల్ గ్రామానికి చెందిన సైక లక్ష్మికి మంజూరైన రూ. 54వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును యూత్ కాంగ్రెస్ నాయకులు గురువారం అందజేశారు. నాయకులు గుమ్మోర్ల సందీప్, రమేశ్, ఎల్లసారం అశోక్ పాల్గొన్నారు.

అమృత్-2 పనులు వేగవంతం చేయాలి

- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా

నిజామాబాద్ సిటీ: అమృత్–2 పథకం కింద కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధుల నుంచి చేపట్టిన పనులను వేగవంతం చేయాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని అర్బన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పబ్లిక్ హెల్త్, మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అమృత్–2 పథకం కింద నగరంలో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ, మ్యాన్ హోల్స్ పనులను వేగవంతం చేయాలన్నారు. వాటర్ వర్క్స్ విభాగంలో వాటర్ ట్యాంక్‌ల నిర్మాణం పూర్తిచేసి వాడుకలోకి తేవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 60 కోట్లతో డివిజన్‌కు రూ. కోటి చొప్పున పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో పబ్లిక్ హెల్త్ అండ్ ఇంజినీరింగ్ ఈఈ తిరుపతిరెడ్డి, డీఈ నగేశ్, ఏఈలు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధన్‌పాల్



జెండా ఊపి వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

అయ్యప్పలకు అన్నదాన సేవ చేయడం అదృష్టం

సుభాష్‌నగర్: శబరిమలలో అయ్యప్ప మాలధారులు, భక్తులకు అన్నదాన సేవ చేసుకునే అవకాశం భాగ్యనగర్ అయ్యప్ప సేవాసమితి ఇందూరు నగరశాఖ స్వాములకు దక్కడం అదృష్టమని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. భాగ్యనగర్ అయ్యప్ప సేవాసమితి ఇందూర్ నగర శాఖ ఆధ్వర్యంలో శబరిమలలో నిర్వహించే అన్నదానానికి సంబంధించిన సామాగ్రి వాహనం నగరంలోని నాందేవ్‌వాడలో ఉన్న ఛత్రపతి హనుమాన్ ఆలయం నుంచి బయల్దేరింది. వాహనానికి ధన్‌పాల్ జెండా ఊపి ప్రారంభించారు. శబరిమల నిలకల్ ప్రాంతంలో జనవరి 7 నుంచి 14వతేదీ వరకు ఇందూరు నగరశాఖ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఇందుకోసం 101 క్వింటాళ్ల బియ్యం, పప్పుదినుసులు, నూనె, ఇతర సామగ్రి మొత్తం సుమారు రూ.9లక్షల విలువైన సామగ్రితో వాహనం బయల్దేరిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో అయ్యప్ప మాలధారులు ప్రకాశ్‌రెడ్డి, ఆగమయ్య, గంగరత్నం, రవి, పార్శి రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో పూజలు

సుభాష్‌నగర్: నగరంలోని కంఠేశ్వర్‌లో ఉన్న అయ్యప్ప ఆలయంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గురువారం ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు స్వామి వారిని దర్శించుకున్నారు. అయ్యప్ప ఆశీర్వాదం జిల్లా ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం వేద పండితులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

జిల్లా జడ్జిని కలిసిన బార్ అసోసియేషన్ సభ్యులు

ఖలీల్‌వాడి: జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాలను బార్ అసోసియేషన్ సభ్యులు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. పూలమొక్కను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్‌మోహన్ గౌడ్, రాజు, వసంత్ రావు, సురేశ్ దొన్పాల్, దీపక్, న్యాయవాదులు పేర్కొన్నారు.

న్యాయవాది రాజీవ్‌ర్ మృతికి నివాళి

ఆర్మూర్ బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది రాజీవ్‌ర్ మృతికి బార్ అసోసియేషన్ సభ్యులు సంతాపం వ్యక్తం చేశారు. రెండు నిమిషాలు మౌనం పాటించి, నివాళి అర్పించారు. అధ్యక్షుడు జగన్మోహన్, న్యాయవాదులు పాల్గొన్నారు.



జడ్జికి పూలమొక్క అందజేస్తున్న సభ్యులు

వర్క్‌షాప్‌కు హాజరైన డైరెక్టర్



జక్రాన్‌పల్లి: హైదరాబాద్‌లోని ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ విశ్వ విద్యాలయంలో వరాహముఖి ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన వర్క్‌షాప్‌కు మనోహరాబాద్ జీఎంకేపీఎం డైరెక్టర్ పొట్కురి తిరుపతిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా డైరెక్టర్ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. గత రెండు రోజులుగా నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఎన్నో విషయాలపై అవగాహన పెంచుకున్నామని తెలిపారు. కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ ఉదయ భాస్కర్‌ను కలిసి రైతు ఉత్పత్తిదారుల సంఘానికి సహాయ సహకారాలు అందించాలని కోరినట్లు తెలిపారు. అందుకు సీజీ ఎం సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు.

దీక్షలో సర్వమత ప్రార్థనలు

నిజామాబాద్‌అర్బన్: తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్‌లో చేపట్టిన ఉద్యోగుల దీక్ష గురువారం కొనసాగింది. నిరసనలో భాగంగా ఉద్యోగులు సర్వమత ప్రార్థనలు చేశారు. సమ్మెకు ఏబీవీపీ నాయకులు నవీన్, శివకుమార్, ప్రవీణ్, శశిగౌడ్, బాలకృష్ణ, దుర్గదాస్, డీటీహెచ్ నాయకులు బాలయ్య, ఈశ్వర్ పాల్గొని మద్దతు తెలిపారు. దీక్షలో సమగ్ర శిక్ష ఉద్యోగులు రాజు, భూపేందర్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



సర్వమత ప్రార్థనలు చేస్తున్న వివిధ మతపెద్దలు

సమన్యాయం కోసమే ఎస్సీ వర్గీకరణ



ఖలీల్‌వాడి: షెడ్యూల్ కులాల రిజర్వేషన్ వర్గీకరణ సమన్యాయం కోసమేనని నిజామాబాద్ జిల్లా మాదిగ లాయర్స్ ఫెడరేషన్ నేతలు అన్నారు. అనంతరం రెండు పేజీల వినతిపత్రాన్ని అందజేశారు. ఎస్సీ వర్గీకరణతోనే షెడ్యూల్ కులాల్లో వెనుకబడిన వారికి రిజర్వేషన్ ఫలాలు అంది అంబేద్కర్ కోరుకున్న సమన్యాయం చేరుతుందని అన్నారు. వినతిపత్రం అందించిన వారిలో పడిగల వెంకటేశ్, ఆశ నారాయణ, దీపక్, అన్వేష్, సుజిత్ బాలేకర్, దేవదాసు చందక్ ఉన్నారు.

పరిశోధనలతోనే నూతన ఆవిష్కరణలు

నిజామాబాద్ రూరల్: పరిశోధనలతోనే అనేక నూతన ఆవిష్కరణలు జరుగుతాయని హెచ్‌ఎం లలిత అన్నారు. గురువారం ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి తెలుగు సాహిత్యంలో డాక్టరేట్ అందుకున్న సారంగపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు ఎస్ గంగాధర్‌ను పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పరిశోధనలు ముందు తరాలకు దారి చూపుతాయని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు డాక్టర్ సల్ల సత్యనారాయణ, రాధాకృష్ణ, డి గోపాల్, జావిద్, విద్యాసాగర్, ఘనపురం దేవేందర్, కృష్ణంరాజు, సుజాత, స్వరూప, అనిత, లలిత, శ్రీలత పాల్గొన్నారు.



గంగాధర్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

పుష్కర క్షేత్రాన్ని సందర్శించిన అదనపు డీసీపీ

రెంజల్: కందకుర్తి త్రివేణి సంగమ పుష్కరక్షేత్రాన్ని అదనపు డీసీపీ బస్వారెడ్డి గురువారం సందర్శించారు. కందకుర్తి గ్రామంలోని ఆలయాల చరిత్రను అడిగి తెలుసుకున్నారు. త్రివేణి సంగమానికి వచ్చిన పేరు ఇక్కడ కలిసే నదుల వివరాలను స్థానిక ఎస్సై సాయన్న ఆయనకు వివరించారు. గోదావరి నదితో పాటు స్థానిక విశిష్టతను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం రెంజల్ స్టేషన్‌ను సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట బోధన్ ఏసీపీ శ్రీనివాస్, ఎస్సై సాయన్న, సిబ్బంది ఉన్నారు.



పుష్కర క్షేత్రాన్ని పరిశీలిస్తున్న అదనపు డీసీపీ

భీమ్ ఆర్మీ ఫౌండర్‌ను కలిసిన జిల్లా నాయకులు



నిజామాబాద్ నాగారం: మహారాష్ట్రలో భీమ్ ఆర్మీ ఫౌండర్ చంద్రశేఖర్ ఆజాద్ రావణ్‌ను జిల్లా నాయకులు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షుడు మాదాలె అజయ్,విజయ్ సాలుంకే, ఎస్కే మెరాజ్,మనోజ్,వినోద్ ఉన్నారు.

హరితహారం చెట్లపై గొడ్డలివేటు

వేల్పూర్: మండలంలోని పలు గ్రామాల్లో రహదారుల వెంట ఉన్న హరితహారం చెట్ల నరికివేత యథేచ్ఛగా కొనసాగుతోంది. ఒకవైపు ట్రాన్స్‌కోవారు కరెంటు సరఫరాకు అడ్డు వస్తున్నాయని నరికేస్తుండగా, మరోవైపు తమ పంటకు నీడను కల్పిస్తూ దిగుబడిని తగ్గిస్తాయని ఆరోపిస్తూ రైతులు చెట్లను నరికేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. గత ప్రభుత్వం హరితహారం మొక్కలపై ప్రత్యేక శ్రద్ధ కనబరచి పెంచగా, వాటి నిర్వహణను ప్రస్తుతం పట్టించుకునేవారు లేక ఎవరికి వారు ఇష్టారీతిగా నరికేస్తున్నారని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఏ ఒక్క మొక్కను ధ్వంసం చేసినా, చెట్టును నరికినా జీపీ కార్యదర్శులు, మండల అధికారులు జరిమానా విధించేవారు. ప్రస్తుతం మండల స్థాయి అధికారులు, జీపీ కార్యదర్శులు, ఇతర సిబ్బంది ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో ఉండడంతో చెట్లపై దృష్టి కొరవడినట్లు స్పష్టమవుతోంది.



పడగల్‌లో నరికివేసిన హరితహారం చెట్లు

ఏకసభ్య కమిషన్‌కు వినతి

నిజామాబాద్‌అర్బన్: ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగంలోని అధికారణ 341 ప్రకారం విరుద్ధమని దీనిని వ్యతిరేకిస్తున్నామని మాల సంక్షేమం సంఘం నాయకులు ఏకసభ్య కమిషన్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షులు సక్కి విజయ్ కుమార్, నీరడి లక్ష్మణ్, పద్మారావు, చంద్రశేఖర్, సక్కి ప్రబంజన్, సిద్ధం రాజేందర్, బంగారు సాయిలు, రవి పాల్గొన్నారు.

తడి-పొడి విధానం పాటించాలి

కమ్మర్‌పల్లి: రైతులు వరి సాగులో తడి–పొడి విధానం పాటిస్తే ప్రయోజనం చేకూరుతుందని కమ్మర్‌పల్లి మండల వ్యవసాయాధికారి రమ్యశ్రీ పేర్కొన్నారు. గురువారం మండలంలోని నర్సాపూర్‌లో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరి సాగులో తడి–పొడి విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వరిలో కలుపు తొలగించుకున్న తర్వాత పొట్ట దశ వరకు ఉన్న సమయంలో ఎక్కువ నీరు అవసరం ఉండదని తెలిపారు. ఈ విధానంతో చేనుకు నీరు అవసరం ఎక్కువగా ఉండది కాబట్టి తడి, పొడి విధానం పాటించి యాసంగిలో చివరి దశ వరకు నీరు అందించవచ్చని తెలిపారు. అనంతరం రైతులకు ఏడబ్ల్యూడీ పైపులు అందించారు. ఫౌండేషన్ ప్రతినిధులు చింత శ్రీను, మహేందర్, రైతులు సంజీవ్, రమేశ్, ఎర్రన్న, లింబన్న, ప్రవీణ్, బుచ్చన్న, సాయన్న తదితరులు పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో

శబరిమలకు తరలిన అయ్యప్ప భక్తులు

ధర్పల్లి: మండల కేంద్రానికి చెందిన మాలధారణ చేపట్టిన అయ్యప్ప స్వాములు గురువారం శబరిమలకు వాహనంలో తరలివెళ్లారు. స్థానిక శ్రీలక్ష్మీ నృసింహ స్వామి ఆలయంలో గురుస్వాములు నందు, తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో స్వాములకు ఇరుముడి కట్టి, ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

సన్మానం



ఖలీల్‌వాడి: జిల్లా కేంద్రానికి వచ్చిన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు మాజీ న్యాయమూర్తి, ఎస్సీ వర్గీకరణ విచారణ కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్‌ను నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూలు జగన్ మోహన్‌గౌడ్ ప్రభుత్వ అతిథి గృహంలో కలిసి సన్మానించారు. గతంలో జిల్లా జడ్జిగా పని చేసిన గుర్తులను షమీమ్ అక్తర్ గుర్తుచేసుకున్నారు. జిల్లా బార్ ప్రధాన కార్యదర్శి వసంత్ రావు, చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ రాజ్ కుమార్ సుబేదార్ ఉన్నారు.

మోకాళ్లపై కూర్చుని నిరసన



మోకాళ్లపై కూర్చుని నిరసన తెలుపుతున్న హమాలీలు

నిజామాబాద్ సిటీ: సివిల్ సప్లైస్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న హమాలీలు, స్వీపర్ల సమ్మె రెండో రోజు కొనసాగింది. గురువారం సమ్మెలో భాగంగా మోకాళ్లపై కూర్చుని నిరసన తెలిపారు. అనంతరం ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓమయ్య మాట్లాడుతూ.. సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ద్వారా బియ్యం పంపిణీలో ప్రముఖ పాత్ర వహిస్తున్న హమాలీలు, స్వీపర్లకు బకాయి వేతనాలు ఇవ్వాలన్నారు. సమ్మెకు జిల్లా కుకింగ్ గ్యాస్ ఏజెన్సీస్ వర్కర్స్ యూనియన్ నాయకులు, బీడీ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు దేవేందర్, ఖైసర్, నాగరాజ్ జావీద్, రాజు, వాజిద్, చంద్రమ్మ, సాయిలు పాల్గొన్నారు.

డిచ్‌పల్లిలో..

డిచ్‌పల్లి: రాష్ట్ర సివిల్ సప్లైస్ హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో చేపడుతున్న సమ్మె కొనసాగుతోంది. రెండో రోజైన గురువారం హమాలీలు మోకాళ్లపై నిలబడి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకుడు ఓమయ్య మాట్లాడుతూ.. క్వింటాలుకు రూ.26 నుంచి రూ.29కి పెంచిన కూలీ రేట్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు సమ్మె కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో మోహన్, గౌస్, దిలీప్, జాకీర్, బాలాజీ, నాగనాథ్, మనోహర్, లక్ష్మణ్, సంజు తదితరులు పాల్గొన్నారు.



డిచ్‌పల్లిలో నిరసన తెలుపుతున్న హమాలీలు

క్యాలెండర్ల ఆవిష్కరణ

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని కలెక్టర్ కార్యాలయంలో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన డైరీ, క్యాలెండర్‌ను కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎం బాలయ్య, లంక శ్రీధర్, పి దాసు, రామదాసు, నాగరాజు, రాసరి పెంటన్న, విజయ్ కుమార్, జనార్దన్, గట్టు ఈశ్వర్, ఆనంద్, కిషన్, బాల్‌రాజ్, లింగన్న, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో..

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నూతన క్యాలెండర్, డైరీని డీఈవో అశోక్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో డి సత్యానంద్, ఓ రమేశ్, జి గంగాధర్, ఎం మల్లేశ్, ఎస్ రాజారాం, సాయన్న, ఆనందం, బాబులు, సోన్‌పేట్ గంగాధర్, రవీందర్, శంకర్, లింగన్న, శ్యామ్‌రావు, కపిల్ దేవ్, ప్రేమ్‌లాల్, అనంత్ తదితరులు పాల్గొన్నారు.

ఇందూర్ మదర్ హుడ్ ఆస్పత్రి ఆధ్వర్యంలో..

నిజామాబాద్ నాగారం: ఇందూర్ మదర్ హుడ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన క్యాలెండర్‌ను డీఎంహెచ్‌వో రాజశ్రీ తన కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో చందర్, కరిపె తేజస్వి, కె శివాని, అక్షయ్ కుమార్, కరిపె రవీందర్ పాల్గొన్నారు.



డీటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్



యూటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఈవో



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఎంహెచ్‌వో

ప్రభుత్వ నిర్ణయంపై హర్షం

నిజామాబాద్‌అర్బన్: మహిళలను అక్షరాస్యులను చేసేందుకు ఎంతో శ్రమించిన సావిత్రి బాయి పూలే జయంతిని రాష్ట్ర వ్యాప్తంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రతి ఏడాది నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడంపై బీసీటీయూ జిల్లా అధ్యక్షుడు మాడవేటి వినోద్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జనవరి 3న మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించుకోవాలని.. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	160
		లైవ్	120
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	79,500	వెండి(కిలో)	92,000
22 క్యారెట్స్	73,350		

- నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	12	గాజరుగడ్డ	40	60
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	50	80
బీరకాయ	40	60	దోసకాయ	20	40
దొండకాయ	30	50	ఆలుగడ్డ	40	60
బీర్నీసుకాయ	40	60	గోబిగడ్డ	20	40
కాకరకాయ	30	50	గోబిపువ్వు	20	40
వంకాయ	20	40	బీట్‌రూట్	30	50
పాలకూర	15	30	కరివేపాకు	50	70
మెంతికూర	20	40	చామగడ్డ	30	50
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	30	50
పుదీనా	50	80	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	40	60			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	మార్క్స్(తెలుగు)-10.25,1.20, 10.30 మార్కో(తెలుగు)-4.15 పుష్ప-2(తెలుగు)-7.00
స్క్రీన్-2	ముఫాసా(తెలుగు)3డీ-1.20 పుష్ప-2(తెలుగు)-3.50 మార్కో(తెలుగు)-7.45,10.35
స్క్రీన్-3	ముఫాసా(తెలుగు)3డీ-10.50, 5.05,7.30 పుష్ప-2(తెలుగు)-1.10, 9.55

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	పుష్ప-2(తెలుగు)-10.20,2.45 మార్కో(తెలుగు)-7.10 ముఫాసా(3డీ ఇంగ్లీష్)-10.15
స్క్రీన్-2	ముఫాసా(3డీ తెలుగు)-11.00,1.50, 4.40,7.30 పుష్ప-2 (హిందీ)- 10.20
స్క్రీన్-3	మార్కో(తెలుగు)- 11.05 పుష్ప-2(హిందీ)-2.10 పుష్ప-2(తెలుగు)-6.15 బేబీజాన్(హిందీ)-10.40
స్క్రీన్ -4	క్రావెన్ ది హంటర్(తెలుగు)- 11.00,7.55 క్రావెన్ ది హంటర్(ఇంగ్లీష్)-5.00 మార్కో(తెలుగు)-1.55, 10.50
లలితామహల్	యుఐ(తెలుగు)-11.15, 2.15 విడుదల పార్ట్-2(తెలుగు)-6.15,9.15
దేవి	ముఫాసా(2డీ తెలుగు)
నటరాజ్	మ్యాక్స్(తెలుగు)-2.00,9.00 క్రావెన్ ది హంటర్- 11.00,6.00
విజయ్	పుష్ప-2 (తెలుగు)